నవతెలంగాణ
మహబూబ్‌నగర్
మంగళవారం 22 ఆగస్టు 2023

అర్హులైన గిరిజనులకు గృహలక్ష్మి : సర్పంచ్



నవ తెలంగాణ- మిడ్జిల్

అర్హులైన గిరిజనులందరికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో గృహలక్ష్మి పథకంలో ఇల్లు మంజూరు చేయిస్తామని సర్పంచ్ భాస్కర్ నాయక్ ,బీఆర్ఎస్ టీసెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్ తెలిపారు. ఈధులబై తండ గ్రామపంచాయతీలోని ,కాటోనిగడ్డ తాండ లో సోమవారం గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న గిరిజన మహిళలు లబ్ధిదారుల ఇళ్లను పంచాయతీ కార్యదర్శితో కలిసి పరిశీలించారు. రాజకీయాలకతీతంగా అర్హులైన గిరిజన అందరికీ విడుదలవారీగా ఇండ్లు మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారు. గిరిజనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రాధాన్యాన్ని చేస్తున్నారని ప్రజలు కూడా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ,నాను, నాయక్, రమేష్ నాయక్, అమర్ సింగ్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి లక్ష్మారెడ్డికి జడ్చర్ల టికెట్



బాలానగర్ : జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీఅభ్యర్థిగా చర్ల కోల లక్ష్మారెడ్డిని మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు సోమవారం విడుదల చేశారు. విడుదల చేసిన లిస్టులో ముఖ్యమంత్రిచంద్రశేఖర్ రావు మూడవసారి పేరు ఖరారు అయిందని మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు పోటీగా కాంగ్రెస్,బీజేపీ,బీఎస్పీ అభ్యర్థులు ఎవరో తేలాల్సి ఉంది.

మద్యం దుకాణాలకు
బేరసారాలు

- లాటరీ ద్వారా దక్కించుకున్న వారితో మంతనాలు
- సిండికేట్‌గా మారి మద్యం దుఖాణాలకు టెండర్లు
- రెట్టింపుకు అమ్మకాలకు పెడుతున్న లబ్ధిదారులు

మద్యం దుకానాలను లాటరీ ద్వారా దక్కించుకున్న వారితో కొంతమంది బేరసారాలకు పాల్పడుతున్నారు. ఎంత డబ్బైనా సరే కొనుగోలు చేయడానికి సిద్ధం అవుతున్నారు. సిండికేట్‌గా మారి 10 నుండి 50 వరకు టెండర్లు వేసిన వారున్నారు. ఏటా మద్యం దుఖానాల ద్వారా లక్షలు కూడబెట్టిన వారు తిరిగి దుకానం కోసం పైరవీలు చేస్తున్నారు. దుఖానాలు అవసం లేని వారు సైతం టెండర్లు దక్కించుకొని అధిక లాభాలకు అమ్ముకానికి పెడుతున్నారని తెలుస్తోంది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

అసెంబ్లీ , పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండంతో మద్యం దుకాణాల కోసం వేలాది మంది టెండర్లు వేశారు. ఎన్నికల్లో విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తారని అందుకే లాబదా యకమైన వ్యాపరంగా ఈవృత్తిని ఎంచు కుంటున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 230 మద్యం దుకాణాలున్నాయి. వీటికి టెండర్లు పిలువగా 8595 దరఖాస్తులు వచ్చాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 54 దుఖాలకు 2542 మంది దరఖాస్తులు చేసుకున్నారు.నారాయణపేటలో 36 దుకాణాలకు 1029 మంది నాగర్‌కర్నూల్‌లో 67 దుఖానాలకు 2524 మంది వనపర్తి జిల్లాలో 37 దుకాణాలకు 1329 మంది గద్వాల జిల్లాలో 36 దుకాణాలకు 1171 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో 25 దుకాణాలకు భారీగా డిమాండ్ ఉంది. సోమవారం సాయంకాలానికి టెండర్లు తీసి 230 మందికి అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు నడుస్తున్న దుఖాణాలకు ఇంకా మూడు నెలల గడువు ఉంది. అయినా.. ప్రభుత్వం నూతన మద్యం పాలసి విధానం ద్వారా టెండరు దారులపై భారం మోపింది. ఒక్కో వ్యక్తి దుకాణానికి దరఖాస్తు చేసుకోవాలంటే రూ. 2 లక్షలు డీడీ రూపంలో చెల్లించాల్సింది. అయితే నూతన మద్యం పాలసీలో ఒక దుఖానానికి ఎన్నైనా దరఖాస్తులు చేసుకునే వెసలుబాటు కల్పించారు. దీంతో ఆర్థికంగా ఉన్న వారు ఒకే



దుకాణానికి 10 నుంచి 20 దాకా టెండర్లు వేశారు. కొత్త మద్యం పాలసి విదానం వల్ల టెండరు దారుల నుండి డబ్బులు గుంజడం తప్ప మద్య నిషేదం పై అవగహన కల్పించే ప్రయత్నం చేయలేదనే విమర్శలు వస్తున్నాయి.

మద్య నిషేదం అంటే ఇదేనా..

ఎక్సైజ్ శాఖను మద్యనిషేద శాఖగా పేరు మార్చారు. మద్య నిషేద శాఖ పేరుకు మాత్రమే ఉంది. విచ్చలవిడి మద్యం అమ్మకాలు జరుగుతున్నా... ఏమాత్రం పట్టించకోరు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్ముతున్నారు. ముఖ్యంగా 14 ఏళ్లలోపు చిన్నారులకు మద్యం అమ్మకూడదు. గుడి,బడి సమీపంలో దుకాణాలు ఉంచరాదు. పరిమితయ సమయంలోనే మద్యం షాపులు తెరిచి ఉంచాలి. ముఖ్యంగా కల్తీ మద్యంను అరికట్టేవిదంగా చర్యలు ఉండాలి.. జాతీయ పండగల సందర్భంగా మద్యం నిషేదం పెట్టాలి. ఇటువంటి నిబంధనలేవి లేకపోవడం చేత విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మద్యనిషేదం కోసం కట్టిన చర్యలు తీసుకోవాలని పలు మహిళా సంఘాల నాయకులు కోరుతున్నారు.



2వ ఏఎన్ఎం పై బీఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆరోగ్య శాఖలో 22 సంవత్సరాలుగా సేవలందించిన రెండో ఏఎన్ఎంలపై బీఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని సీఐటీయూ టౌన్ నాయకుడు రాజ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో 2 ఏఎన్ఎంలో సీఐటీయూ కార్యాలయం నుంచి రేవా హోటల్ వరకు జాతీయ రహదారిపై నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, ఏఎన్ఎంల జిల్లా కార్యదర్శి నేహా మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగంలో ఎన్నో రకాలుగా సేవలందిస్తా ఉన్నామన్నారు. కట్టడుగు కాలంలో కరోనాల కూడా ప్రాణాలనే తృణప్రాయంగా పెట్టి కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించామన్నారు. తమను తక్షణమే పర్మినెంట్ చేయాలని కోరారు. 7 రోజులు గడిచిన ప్రభుత్వంలో చలనం లేకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏ నెలలోని పర్మినెంట్ చేస్తా అని చెప్పి అధికారం చేజిక్కగానే వీరి గురించి సోయే లేదన్నారు. ఏ ఒక్క రోజు కూడా ఏఎన్ఎం ల గురించి డిఆర్ఎస్ ప్రభుత్వము ఆరోగ్య శాఖ మంత్రి ఎవరు కూడా ప్రస్తావించకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు.ఏఎన్ఎం లను తక్షణమే పర్మినెంట్ చేయాలని, లేనిచో వివిధ రూపాలలో ప్రభుత్వంపై కార్యక్రమాలను చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో మంజుల, శ్రీలత, వాసవి, బుజ్జి,స్వప్న సునీత,జయమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

బోనం ఎత్తిన సెకండ్ ఏఎన్ఎంలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

22 సంవత్సరాలుగా ఆరోగ్యశాఖలో సేవలందిస్తున్న రెండవ లను రెగ్యులర్ చేయాలని నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బోనం ఎత్తి మహిళలు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం టీటీడీ కళ్యాణ మండపం ధర్నా చౌక్ దగ్గర సెకండు ఏఎన్ఎంలు చేస్తున్న సమ్మె 6వ రోజు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని రెండవ బోనం కుండ పైన నోటిఫికేషన్ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన చేశారు. అసలు రెండవ ఏఎన్ఎంలు అనే పదంలో వివాక్షత ఉందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు అందరిని ద్వితీయ శ్రేణి ఉద్యోగులుగా భావిస్తున్నారనడానికి నిదర్శనమన్నారు. కరోనా కాలంలో ప్రజలకు సేవ చేసిన సిబ్బందిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకే పని ఒకే విద్య అర్హత ఉన్న తమపై వివక్ష చూపడం వారు ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ గారు 2014 న సెకండ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారని ఎందుకు నిలబెట్టుకోక పోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికులు 57 రోజులు సమ్మె చేస్తే ప్రభుత్వ రంగ సంస్థల్లో రెగ్యులర్ చేసిన మాదిరిగా తమను కూడా రెగ్యులర్ వారు కోరారు. వయసు భారమై ప్రభుత్వము నోటిఫికేషన్ వేస్తే శాఖపరమైన పరీక్షలకు అర్హులు కాలేకపోతున్నారని వారు తెలిపారు.వాళ్ల ఎక్కడికెళ్లాలి వాళ్ళ కుటుంబాలను ఎలా రక్షించుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము వారి పనిని గుర్తించి సమ్మె నుండి విరమింపజేయాలన్నారు. వారి యొక్క సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జిల్లా అధ్యక్షురాలు జయమ్మ ,జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల,జిల్లా ఉపాధ్యక్షులు గిరిజ,పద్మజ ,రాణి, సహాయ కార్యదర్శిలు ఎల్లమ్మ ,జ్యోతి, రేణుక అనురాధ, అంజమ్మ ,జిల్లా కోశాధికారి భాగ్యలక్ష్మి, రజిత, పద్మావతి, నాగవేణి, అలివేలు, సింధూరి ,అన్నపూర్ణ, చెన్నమ్మ రమాదేవి, గౌసియా బేగం, పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా కలెక్టర్ కు వినతి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైయ్యిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఆరోపించారు. సోమవారం తెలంగాణ చౌరస్తాలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిస్తామని చెప్పి తొమ్మిది సంవత్సరాలు గడిచిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు రావలసిన ఉపకార వేతనాలు మెట్రిక్ స్కాలర్షిప్ నేటికీ అందలేదని వారు ఆరోపించారు. బయట మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిన హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు బిల్లు పెంచలేదన్నారు. నేటికీ గురుకుల విద్య 90% ప్రైవేటు భవనాలలోనే నడుస్తుందని రక్షణ కరువైందని అన్నారు. మన ఊరు మనబడి పేరుతో ఎంతో గొప్ప విద్యారంగంలో మార్పులు తీసుకొస్తా అన్న ఈ ప్రభుత్వం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ నా సామెత మాదిరిగా ప్రభుత్వ విధానం ఉందని వారు అన్నారు. అనంతరం కలెక్టర్కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, నందు, శ్రీనాథ్, అజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ శాఖ లైన్ మెన్ పై దాడి కేసు నమోదు

నవతెలంగాణ-గండీడ్

విద్యుత్ శాఖ లైన్ మెన్ పై దాడి ఘటన మండల పరిధిలోని సల్కర్ పేట్ విద్యుత్ సబ్ స్టేషన్ లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం లైన్ మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న గాజుల కేశవులు విధి నిర్వహణలో భాగంగా ఆదివారం పంచాంగల్ తండాలో 10:30 గం.ల సమయంలో విద్యుత్ బకాయి బిల్లు వసూలు చేయడానికి అసిస్టెంట్ ఏదుల రవితో కలిసి వెళ్లాడు.వసుల్లో భాగంగా గ్రామంలోని సుశీల భాయ్ ఇంటికి వెళ్లారు.ఆమె ఇంటికి విద్యుత్ మీటర్ లేదు, విద్యుత్ బకాయి చెల్లించమని అడగగా, చెల్లించను ఏమి చేసుకుంటారో చేసుకోమని అన్నదని,ఆమె అన్న పాండు వృత్తిరీత్యా టీచర్ ఆయనకు ఫోన్ చేసి బిల్లు కట్టమని అడగగా బిల్లు కట్టాం. వైర్ తొలగించమని అన్నాడని,వైర్ తొలగించడానికి వెళుతుండగా సుశీల భాయ్ వచ్చి కాలర్ పట్టుకుని విధులకు ఆటంకం కలిగించిందని సోమవారం ఫిర్యాదు ఇచ్చారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

పరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి కొప్పుల మహేశ్ రెడ్డి

నవతెలంగాణ-గండీడ్



పరిగి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్‌ఎమ్మెల్యే మహేశ్ రెడ్డికి దక్కింది. తెలంగాణ భవన్ లో సోమవారం అధికారికంగా ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. రాష్ట్రంలో త్వరలో జరగ బోయే అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమైన ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థుల పేర్లు ఖరారు జాబితాలో ఎమ్మెల్యే పేరు ఉండ ˜డంతో పార్టీ కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు. గత కొంతకాలంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి సైతం పరిగి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు మాకే టికెట్ వస్తుందని,ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేశారు.కానీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్లకే కేటా యించడంతో మనోహర్ రెడ్డి వర్గం బీఆర్ఎస్ లోనే కొనసాగుతుందా,లేదా పార్టీ మారుతుందా,స్వతంత్రంగా పోటీ చేస్తుందా, అన్నది వేచిచూడాల్సి ఉంది.గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగాపనిచేసిన కొప్పుల హరీశ్వర్ రెడ్డి,తనయుడు కొప్పుల మహేశ్ రెడ్డి, ఆయన కుటుంబనేపథ్యం తల్లి గిరిజా రెడ్డి,భార్య ప్రతిమ రెడ్డి, కుమారుడు వర్షిత్ రెడ్డి, కూతురు వినీషా రెడ్డి, చదువు ఇంటర్మీడియట్ తండ్రి ఎమ్మెల్యేగా పనిచేయడంతో నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవాడు.తోలత జిల్లా రైతు సమన్వయ అధ్యక్షుడుగా, 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు.ఎన్నికల ఇన్చార్జిగా,మున్సిపల్ ఎలక్షన్ ముషీరాబాద్ జిహెచ్ఎంసీ,మునుగోడు ఉపఎన్నికలో పాల్గొన్నారు. రెండవసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించడంతో నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని మంత్రిగా చూడాలన్నదే ఆకాంక్షగా కార్యకర్తలు అభిమానులు ఉన్నారు. రెండవసారిఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో మండల నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపడం వల్లే ఆదాయం

- రాష్ట్రవ్యాప్తంగా 2598 మద్యం దుకాణాలకు 1,31,490 దరఖాస్తులు
- నకిలీ, కల్తీ మద్యం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు
- అత్యంత పారదర్శకంగా మద్యం టెండర్లు
- ఎక్సైజ్ శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అనుమతి లేని మద్యంపై ఉక్కుపాదం మోపడం వల్లే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం రావడం సాధ్యమైందని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం ఎక్సైజ్ టెండర్ల లక్కీ డ్రాకు ముందు అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిన తర్వాత మంత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 2620 మద్యం దుకాణాలు ఉండగా... ప్రస్తుతం 2598 దుకాణాలకు టెండర్లు నిర్వహిస్తు న్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం 131490 మంది టెండర్లలో పాల్గొంటున్నారన్నారు. 22 దుకాణాలకు తక్కువ మొత్తంలో టెండర్లు దాఖలు కావడం వల్ల వాటికి ప్రస్తుతం టెండర్లు నిర్వహిండం లేదన్నారు. అత్యంత పారదర్శకమైన నూతన ఎక్సైజ్ పాలసీని తీసుకురావడం వల్ల ఎక్కడ కూడా మద్యం దుకాణాల కోసం సిండికేట్లు కాకుండా కఠినమైన చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కలెక్టర్ల సమక్షంలో అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ దుకాణానికైనా టెండర్ వేసేందుకు హైదరాబాద్ లో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. గెలుపొందిన వారికి వెంటనే అలాట్మెంట్ ఆర్డర్లు కూడా అక్కడే అధికారులు అందిస్తారన్నారు. టెండర్ల ప్రక్రియలో చిన్న పొరపాటు జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. నీరా పాలసీ తీసుకువచ్చి ఆరోగ్యకరమైన హెల్త్



డ్రింక్ అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు, కల్లు గీత వృత్తిపై ఆధారపడిన గౌడ్స్ కు మద్యం దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లు కల్పించిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలియచేశారు. సమైక్య రాష్ట్రంలో మద్యం మీద వచ్చే ఆదాయం అక్రమ మద్యం వ్యాపారం చేసే వారి జేబుల్లోకి పోయేదని... నకిలీ మద్యాన్ని నిరోధించినందున ప్రస్తుతం ఆ ఆదాయం అంతా నేరుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతోందని మంత్రి తెలిపారు. సమైక్య పాలనలో కొందరు రాజకీయ నేతలు అక్రమ మద్యం వ్యాపారం చేసి కోట్లు గడించేవారని గుర్తుచేశారు. అప్పట్లో కల్తీ మద్యం ఏరులై పారేదన్నారు. గుడుంబా తయారీ వల్ల జనం ప్రాణాలకు ముప్పు పొంచి ఉండేదని తెలిపారు. విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మద్యాన్ని అరికట్టడం ద్వారా, నకిలీ మద్యాన్ని, గుడుంబాపై ఉక్కుపాదం మోపడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందన్నారు. అక్రమమద్యాన్ని అరికట్టడంలో సమర్థవంతంగా పనిచేస్తున్న అధికారులకు క్రమం తప్పకుండా పదోన్నతులు కూడా ఇస్తామని అన్నారు. అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, ఏఎస్పీ రాములు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, సీఐలు వీరారెడ్డి, బాలకృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబర్ 2న శిల్పారామంలో మెగా జాబ్ మేళా

- 105 కంపెనీలు, 10వేలకు పైగా ఉద్యోగాల కల్పన
- జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సెప్టెంబర్ 2వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర, ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జాబు మేళ పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 105 కంపెనీలు పాల్గొంటున్నాయని, సుమారు 10వేలకు పైగా ఉద్యోగాలను కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ద్వారా గత ఏడాది రాష్ట్రంలోని 17 జిల్లాలలో జాబ్ మేళాలు నిర్వహించి 32,000 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఈ 32 వేల మందికి అప్పటికప్పుడే ఉత్తర్వులు సైతం ఇచ్చామన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో గత ఏడాది జూలై 3న నిర్వహించిన జాబ్ మేళాలో 2800 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. జీడిమెట్ల, ఎల్బీనగర్, బాలానగర్ తదితర ప్రాంతాల్లోని పారిశ్రామిక కంపెనీలతో మాట్లాడి ఉద్యోగాలు ఇప్పించామని తెలిపారు. గత నెలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా మహబూబ్ నగర్ ఐటి కారిడార్ లో 650 మందికి ఐటీ కంపెనీలలోనే ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థుల కోసం 10వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకుగాను 105 కంపెనీలకు కంపెనీల ద్వారా ఉద్యోగాలు కల్పించనున్నామని అదే రోజే ఇంటర్వ్యూలు చేసి, ఉత్తర్వులు కూడా అందజేస్తామని తెలిపారు. రూ. 15 వేల నుండి రూ. 1 లక్ష వరకు జీతం వచ్చే విధంగా ఉద్యోగాల కల్పన ఉంటుందన్నారు. సాఫ్ట్ వేర్, ఐటీ, ఫార్మా, బ్యాంకింగ్,



ఇంజనీరింగ్ తదితర రంగాల్లో ఉద్యోగాలు ఉంటాయన్నారు. పదవ తరగతి మొదలుకొని డిగ్రీ వరకు అర్హతకు తగ్గట్టుగా ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆ తర్వాత మహబూబ్ నగర్ జిల్లాకు, తదుపరి ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాలలోని నిరుద్యోగ అభ్యర్థులు అందరికి జాబ్ మేళాలు నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. ఉమ్మడి జిల్లా స్థాయి జాబ్ మేళాలో జాతీయ అంతర్జాతీయ కంపెనీలను కూడా ఆహ్వానిస్తామని తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు నిరుత్సాహ పడవద్దని మంత్రి శ్రీనివాస్ గౌడ్ కోరారు. వారికోసం స్కిల్, అన్ స్కిల్ ట్రైనింగ్ కూడా ఇస్తామని, త్వరలోనే ఐటి టవర్లో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి శాశ్వత ప్రాతిపదికన శిక్షణ ఇస్తామన్నారు. మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇదివరకే న్యాక్, సెట్విన్ ద్వారా శిక్షణ, ఉపాధి కల్పిస్తున్నామని వివరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి 45 కోర్సులలో శిక్షణ కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు .జిల్లా కలెక్టర్ జి రవి నాయక్, సెట్విన్ ఎండీ వేణుగోపాల్, అడిషల్ ఎస్పి రాములు, డి.ఎస్.పి మహేష్, సెట్మా మేనేజర్ విజయ్ కుమార్ తదితరులు ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు.

అరకోర వర్షాలతో రైతన్న ఆగం

- ఎండుతున్న పంటలు
- వర్షం కోసం అన్నదాతల ఎదురుచూపు

రైతులు వేసిన మొక్కజొన్న కంది జొన్న పత్తి పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయి దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు వర్షాకాలం ప్రారంభ దశలో అరకోర వర్షాలతో విత్తనాలు సరిగా వేయకపోగా వర్షాలు పడిన వెంటనే మొక్కజొన్న, కంది, పత్తి పంటలు రైతులు సాగు చేశారు. కానీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక గత నెల 28 నుండి నేటి వరకు చినుకు పడకపోతే పంటలు ఎండిపోతు న్నాయని రైతులు తెలిపారు. దీంతో దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు

నవతెలంగాణ- హన్వాడ

వర్షాలు సక్రమంగా కురవకపోవడం వల్ల మొక్కజొన్న పంటలు కొంతమేరకే సాగు చేశారు. హన్వాడ మండలంలో గత సంవత్సరం కంటే ఏడాది తక్కువ సాగు చేయగా 700 ఎకరాలలో



మాత్రమే పంట సాగు చేశారు. వరి నారు వేయడానికి బోరు బావుల్లో నీరు సమృద్ధి లేక అంతంతమాత్రంగానే వారి పంటను సాగు చేశారు .ప్రస్తుతం వర్షాలు లేక వంటలు కండ్ల ముందు ఎండిపోతుంటే ఇచ్చిన అప్పులు ఎలా తీర్చాలో రైతులు ఆవేదన చెందుతున్నారు. సగం పంట నైన చేతికి వస్తదా లేదా అని ప్రతిరోజు ఎప్పుడు చినుకు పడుతుందని ఆశగా రైతులు ఎదురుచూస్తున్నారు .సగం పంట వస్తుందో రాదో ఏం చేయాలో తోచడం లేదని రైతులు తెలిపారు.

ఏం చేయాలో తోచడం లేదు

25000 పెట్టి మొక్కజొన్న పంట సాగు చేశాను రెండు ఎకరాలు పన్నెండు వందలకు నాలుగు కిలోల మొక్కజొన్న పది బస్తాలు తీసుకొచ్చి పంట సాగు చేశాను పంట పూర్తిగా కండ్ల ముందే ఎండిపోతుంది ఏం చేయాలో తోచడం లేదు సగం పంటనున్న వస్తే కొంతైనా అప్పు తీరుతుంది ప్రభుత్వమే ఆదుకోవాలి

డబ్బా కేశవులు రైతు ఇబ్రహీంబాద్

నాలుగు ఎకరాలు మొక్కజొన్న పంట సాగు చేశాను

నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశాను 50,000 పెట్టుబడి పెట్టాం. పంట ఎండిపోతుంది 20 రోజులుగా వర్షం లేదు. ప్రస్తుతం పంట పూత దశలో ఉన్నందున ఎండిపోతే సగం పంటలైన వస్తుందో రాదో తెలియదు.

రైతు కొత్తకోట రంగారెడ్డి ఇబ్రహీంబాద్

వలస కూలి మృతి

వీపనగండ్ల :మండల పరిధిలోని నాగర్ల బండ తాండ గ్రామానికి చెందిన రత్నావత్ మంగియ (45) . వలస కూలి బస్సు ఢీకొని మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామం నుంచి నల్గొండ జిల్లాకు వలస వెళ్లాడు రోజు కూలి పని కోసం తన బైక్ మీద వెళ్లేవారు. ఎప్పటిలాగే సోమవారం కూడా పనికి వెళ్లే సందర్భంలో రోడ్డుపక్కల వెళ్లే ప్రైవేటు బస్సు టైరు పంచర్ కావడంతో బస్సు డ్రైవర్ బైక్పై వెళ్తున్న వలస కూలీలు కొట్టడం జరిగింది. అక్కడికి అక్కడే గుర్తించడం జరిగిందన్నారు. మృతు డికి భార్య ఇద్దరు కుమారులు ము గ్గురు కూతుర్లు ఉన్నారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ రాణి రామచందర్ డిమాండ్ చేశారు

అసెంబ్లీలో మొదటి సీటు నిరంజన్ రెడ్డి

రేవల్లి : రేవల్లి మండల కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా దగ్గర బిఆర్ఎస్ నేత ఎంపీపీ సేనాపతి మాట్లాడారు. తెలంగాణ భవనంలో ప్రెస్ మీట్ పెట్టిన " కేసీఆర్" బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్య ర్థులను ప్రకటించనున్న సీఎం కేసీఆర్. వనపర్తి నియోజకవర్గం బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అసెంబ్లీ సీటు మొదటి లిస్టులో ఉన్నది. సందర్భంగా, టిఆర్ఎస్ నాయకులు సాయంత్రం బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో జడ్పిటిసి భీమయ్య, ఎంపీటీసీ శ్రీశైలం, రేవల్లి సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి, చిర్కపల్లి సర్పంచ్ సునీల్, మండల పార్టీ ప్రెసిడెంట్ రఘురాం రావు, రైతుబంధు కోఆర్డినేటర్ కాల కుర్మయ్య నాగపూర్ సర్పంచ్ జ్యోతి శ్రీను, ఉపసర్పంచ్ సున్నిత వెంకటేష్, కొంకలపల్లి సర్పంచ్ జగదీష్, పాల్గొన్నారు.

కోటి మొక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

ఆగస్టు 26వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న కోటి మొక్కలు నాటే కార్యక్రమం వనపర్తి జిల్లాలో విజయవంతం చేయడానికి సంసిద్ధులు కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా అధికారులను కోరారు సోమవారం ఐడిఓసి లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన సూచించారు పౌరుల ద్వారా 86 అర్జీలు అందాయి వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల పనితీరును పర్యవేక్షించాలని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని మండల ప్రత్యేక అధికారులను కోరారు దళిత బంధు గృహలక్ష్మి పథకాలతోపాటు వెనుకబడిన తరగతుల వారికి మైనార్టీ వర్గాల వారికి అందించే ఆర్థిక సహాయం అర్జీల విచారణ నివేదికలు త్వరగా అందేటట్టు మండల స్థాయి అధికారులతో సమీక్షించాలని కోరారు. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీలు వారంలోపు సరైన విచారణ జరిపి అర్థవంతమైన వివరాలతో అర్జీదారకు ఎండార్స్మెంట్ జారీ చేయాలని అన్ని ఎండార్స్మెంట్ కాపీలను ప్రజావాణి సైట్లో అప్లోడ్ చేయాలని కోరారు పౌరుల అర్జీల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సహించలేమని అన్నారు.

టిఆర్ఎస్‌లోయువకులు చేరికలు

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు రాకేష్ రాజేష్ మధు అరుణ్ ఉదయ్ అబ్దుల్లా ఆధ్వర్యంలో దాదాపు 150 మంది వనపర్తికి చెందిన యువత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి సాదరంగా కండువా కప్పి ఆహ్వానించారు.

ఎమ్మెల్యే టికెట్ కోసం టీపీసీసీకి చిన్నారెడ్డి దరఖాస్తు

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి ఎమ్మెల్యే స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ చెల్లెల చిన్నారెడ్డి సోమవారం దరఖాస్తు చేసుకున్నారు. గాంధీభవన్‌లో ఐసీసీ టీపీసీసీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న నాయకులందరూ దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వనపర్తి నియోజకవర్గ శాసనసభ స్థానానికి మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి అభ్యర్థిత్వాన్ని దరఖాస్తును తమ తనయుడు ఏఐపిసి కోఆర్డినేటర్ డాక్టర్ జి ఆదిత్య రెడ్డి టీపీసీసీ కమిటీ కి దరఖాస్తు ఫారం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మజీద్ భూమిపై కలెక్టర్ కు వినతి

నవ తెలంగాణ- ఆత్మకూరు

అమర చింత పట్టణంలో జామియా మజీద్ కు చెందిన 2 ఎకరాల 15 గుంటల పట్టా భూమిని వక్ఫ్ బోర్డ్ నుండి తీయాలని సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చినట్లు జామియా మసీదు సహాయ కార్యదర్శి తౌఫిక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మసీదు నిర్వారణకు రెండు ఎకరాల 15 గుంటల పట్టా భూమిని 1993లో మాజీ ఎమ్మెల్యే మురళీధర్ రెడ్డి గారితో ముస్లింలు కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పట్టా పాస్ పుస్తకంతో పాటు రెండు సంవత్సరాల వరకు రైతుబంధు డబ్బులు కూడా పడ్డాయన్నారు. రెండు సంవత్సరాల క్రితం ధరణి పేరుతో రెవెన్యూ అధికారులు తప్పిదం చేసి ఎవరికీ నోటీసులు ఇవ్వకుండా జామియా మసీదు భూమిని వక్ఫ్ బోర్డులో కలపడం జరిగిందని ఆయన అన్నారు. ఇట్టి భూమిని వక్ఫ్ బోర్డు రికార్డులు కూడా లేదని అధికారులు ధ్రువీకరించారని కావున ఇప్పటికీ కలెక్టర్ గారికి నాలుగు సార్లు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు, ఇప్పటికైనాకలెక్టర్ స్పందించి వనపర్తి ఆర్డిఓ గారితో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరినట్లు అయన పేర్కొన్నారు.

గుజరాత్ పర్యటనకు ఉపాధ్యాయుడి ఎంపిక

వనపర్తి : వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణవాసి ఉపాధ్యాయుడు మురళి కృష్ణ గుజరాత్ పర్యటనకు ఎంపికయ్యాడని డీఈవో గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మురళీ కృష్ణ కొత్తకోట మండలం రామకష్టాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ హైదరాబాద్ డైరెక్టర్ ఆదేశానుసారం ప్రొఫెసర్ తహిషిన్ సుల్తానా నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం నుంచి 16 మంది ప్రతినిధుల బందంలో ఒకరిగా ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ బందం ఈనెల 22 నుండి 23 వరకు ఐఐటి గాంధీ నగర్ గుజరాత్‌ను సందర్శించి అక్కడ ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసి కార్యక్రమంలో మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించుటకు ఉపయోగించే బోధన ఉపకరణాల పనితీరుపై అవగాహన శిక్షణా తీసుకొని వాటిని మన తెలంగాణ రాష్ట్రంలో అమలుపరచుటకు అవగాహన సదస్సు లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన మురళీకష్ణను జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, ఏడి నరహరి, సూపర్డెంట్, కొత్తకోట ఎంఈఓ కష్ణయ్య, రామకృష్ణాపురం గ్రామస్తులు, ఎస్‌జీటి యూనియన్ నాయకులు అభినందించారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని కర్ణాటక ఎంఎల్సీ తేజస్విని గౌడ అన్నారు.మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామ ఫంక్షన్ హాల్లో సోమవారం బీజేపీ ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందిస్తుంటే రాష్ట్రం మాత్రం ప్రజలను మభ్యపెడుతుందన్నారు.ప్రతి నాయకుడు బిజెపి నెరవేరుస్తున్న హామీలను ప్రజలకు తెలిపి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుదర్శన్ రెడ్డి,ఎగ్గని నరసింహులు,బాలమనెమ్మ, జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, యూత్ అధ్యక్షులు బిట్లి రాజశేఖర్, ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి చిన్నారెడ్డి ఆర్థిక సాయం

వనపర్తి : వనపర్తి మున్సిపల్ పరిధిలో 11వ వార్డుకు చెందిన బిక్కరి శాంతమ్మ మరణ వార్తతెలుసుకున్న మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల చెన్నారెడ్డి బెక్కరి శాంతమ్మ అంత్యక్రియలకు రూ.5000ల ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ బెక్కరి శాంతమ్మ మతదేహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజ్ అబ్దుల్లా, బాలరాజ్ గాంధీ 21వ వార్డు అధ్యక్షులు ద్యారపోగు విజయ్, సేవాదళ్ వెంకటేష్ ఎండి పాషా జి తిరుపతయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

బోనం కుండలతో రెండవ ఏఎన్ఎంల నిరసన

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో రెండవ ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మెలో భాగంగా సోమవారం బోనం కుండలకు పూజలు చేసి తమ నిరసన తెలిపారు. రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయలేమన్న ప్రభుత్వ తీరును తప్పు పట్టారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఏఎన్ఎంల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మమ్మ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని అప్పట్లో ముఖ్యమంత్రి ఎందుకు ప్రకటించారని ప్రశ్నించారు. మాట తప్పటం న్యాయం కాదన్నారు. కొన్ని శాఖల్లో క్రమబద్ధీకరించారన్నారు. డిమాండ్లు నెరవేరే దాకా పోరాటం ఆపేది లేదన్నారు. అనంతరం బోనం కుండలతో ర్యాలీ నిర్వహించారు. ఏఎన్ఎం నాయకులు సుమిత్ర, లావణ్య, లలిత, రాధ, పరమేశ్వరి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

టికెట్ కేటాయింపు పై సంబురాలు.,

వనపర్తి : త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను సోమవారం మధ్యాహ్నం తెలిసిందే. ఈ జాబితాలో వనపర్తి నియోజకవర్గం నుంచి రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేరు ప్రకటించడంతో టిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక రాజు చౌరస్తాలో పటాకులు పేల్చి, స్వీట్లు పంచుకొని డబ్బులు వాయిస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షుడు బిఎస్ కేశవ్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ నందు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించడంతో ఆయన అభిమానులు టిఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ గతంలో 50 వేల మెజార్టీతో గెలిచారని అదే రెట్టింపు ఉత్సవంతో రెట్టింపు మెజార్టీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు .ఇటి కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ , వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పిఎసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ,ఆత్మకూర్ లక్ష్మి కాంత్ రెడ్డి ,రే చింతల, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, అనిల్ గౌడ్, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, బి ఆర్ ఎస్ నాయకులు సిరాజ్, రియాజ్, విరేశ లింగం ,దండు శ్రీనివాసులు ,కరేశ్రీను, తదితరులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిన మద్యం దుకాణాల కేటాయింపు

- 37 షాపులకు 1841 మంది అర్జీదారులు



వనపర్తి : వనపర్తి జిల్లాలోని మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతిన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన దుకాణాల కేటాయింపు ప్రక్రియ సోమవారం పూర్తయింది. ఎక్సైజ్ పాలసీ 2023-25 సంవత్సరానికి జిల్లాలోని 37 ఎక్సైజ్ దుకాణాలను 1341 మంది అర్జీదారుల సమక్షంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ లాటరీ పద్ధతి ద్వారా కేటాయించారు. సోమవారం వనపర్తి ఐ డి ఓ సి సమావేశ మందిరంలో ఎక్సైజ్ దుకాణాల కేటాయింపులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హెచ్ దత్తు రాజు గౌడ్, జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎక్సైజ్ సిబ్బంది దుకాణాల అర్జీదారులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కేటాయించిన షెడ్యూల్డ్ కులాలకు ఐదు, దుకాణాలు షెడ్యూల్ తెగలు ఒకటి, గౌడ కులస్తులకు నాలుగు, దుకాణాలు జనరల్ కేటగిరిలో 27 దుకాణాలకు అర్జీదారుల సమక్షంలో లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాలు పొందినవారు పాలసీ నిబంధనల ప్రకారం 1/6 నిధులు 22 ఆగస్ట్ వరకు గడువు లోపల డిపాజిట్ చేయాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన జరగకుండా అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంది. మద్యం షాపులో ఎంపిక అనంతరం డిప్యూటీ కమిషనర్ దత్తు రాజు గౌడ్ మాట్లాడుతూ నిర్వహించబడ్డ 2023 - 25 ఎక్సైజ్ విధానము ప్రక్రియ విజయవంతంగా పూర్తికావటానికి దిగువ స్థాయి సిబ్బందితోపాటు మినిస్టీయల్ సిబ్బంది కృషి ఎంతగానో ఉందని ఆయన కొనియాడారు.

ప్రజావాణికి 86 దరఖాస్తులు



వనపర్తి : జిల్లా కేంద్రంలోని ఐడివోసీ కార్యాలయ సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 86 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి రక్షిత కె.మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణికి 12 ఫిర్యాదులు అందాయని ఎస్పీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేశారు. నువ్వు తగాదాలకు సంబంధించి ఆరు ఫిర్యాదులు, భార్యాభర్తలవి మూడు, పరస్పర గొడవలవి మూడు ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు.

వనపర్తి అభివృద్ధిని కొనసాగిస్తాం : మంత్రి



వనపర్తి : వనపర్తి అభివృద్ధిని కొనసాగిస్తానని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి టికెట్ ప్రకటించిన నేపథ్యంలో మంత్రి నిరంజన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వనపర్తిని అగ్రస్థానంలో నిలబెడతానని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో జిల్లా అభివృద్ధిని ఇంకా ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. జిల్లా అభివృద్ధిని కొనసాగించడానికి ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. గత ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించి మీరిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని మంత్రి తెలిపారు. విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం, ఉపాధి రంగాలలో వనపర్తిని అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. లక్షకు పైగా ఎకరాలకు సాగునీరు తీసుకొచ్చానని మంత్రి చెప్పారు. దశాబ్దాలుగా వనపర్తి ప్రజల కల రహదారి విస్తరణ పూర్తి కావస్తున్నదని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామం, తండాలకు బీటీ రహదారులు తీసుకువచ్చానని తెలిపారు. ప్రతి గ్రామంలో వీధివీధినా సీసీ రహదారులు నిర్మించామన్నారు. మిగిలిపోయిన సమస్యలు భవిష్యత్ లో పరిష్కరిస్తానని మంత్రి జిల్లా ప్రజలకు హామీని ఇచ్చారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జీతాలు పెంచుతాం



వనపర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్ల జీతాలు పెంచుతామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శ్రీరంగాపురం జడ్పిటిసి సభ్యుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో జరుగుతున్న స్వీపర్ల సమ్మె 57వ రోజుకు చేరిన సందర్భంగా కాంగ్రెస్ తరపున మద్దతు తెలిపి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ అందరిని మోసం చేశారని విమర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష మాట్లాడుతూ.. 57 రోజులుగా స్వీపర్లు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న స్పందించకపోవడం అహంకారానికి నిదర్శనం అన్నారు. పోరాటంతోనే కనీస వేతలం రూ. 27000 డిమాండ్ నెరవేరుతుందన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు చీర్ల జనార్ధన్, స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, ప్రధాన కార్యదర్శి ఖాజా పాషా స్వీపర్లు పాల్గొన్నారు.

షోయబ్ ఉల్లా ఖాన్ ఆశయాలను సాధిద్దాం

- ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డి. జబ్బార్



వనపర్తి : పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాడి రజాకార్ల చేతిలో ప్రాణాలు కోల్పోయిన అమరజీవి, జర్నలిస్ట్ షోయబ్ ఉల్లా ఖాన్ ఆశయాలను సాధించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డి. జబ్బార్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో షోయబ్ ఉల్లా ఖాన్ 75వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఎం.డి. జబ్బార్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన ఒక గొప్ప జర్నలిస్ట్ షోయబ్ ఉల్లా ఖాన్ అని, ఆయన ఒక పత్రికలో విలేకరిగా చేరి పేద ప్రజల పక్షాన ఆర్టికల్స్, వార్తలు రాస్తున్నాడని రజాకార్ల ఒత్తిడితో పత్రికా యజమాన్యం పత్రిక నుంచి తొలగించారన్నారు. ఆయన మరో పత్రికలో చేరి మళ్లీ పేద ప్రజల పక్షాన వార్తల్లో ఆర్టికల్స్, చైతన్యవంతమైన కథనాలు రాశారని తెలిపారు. దీంతో రజాకార్లు షోయబ్ ఉల్లా ఖాన్ వార్తలు రాయకుండా ఆయన రెండు చేతులను నరికి వేశారని, అయినప్పటికీ ఆయన మెదడు పనిచేస్తూ చేతులు లేకపోయినప్పటికీ ఆయన మేధాశక్తితో పేద ప్రజల తరపున పోరాటాలు కొనసాగించడంతో సహించలేకపోయినా రజాకార్లు చివరికి ఆయన ప్రాణాలను సైతం తీశారని గుర్తు చేశారు. ఒక జర్నలిస్టుగా ఒక గొప్ప జీవితాన్ని ఎంతో ఆదర్శవంతంగా జీవించిన షోయబ్ ఉల్లా ఖాన్ ఆశయాల నెరవేర్చవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గుర్తు చేశారు. షోయబ్ ఉల్లా ఖాన్ చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఖలీల్, సుగుణమ్మ, రామకష్ణ ఉన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ



వనపర్తి : తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. ఆది డిమాండ్ చేశారు. హాస్టల్ సమస్యలపై చలో కలెక్టరేట్ ముట్టడిని వందలాది మంది విద్యార్థులతో సోమవారం ర్యాలీ నిర్వహించి ముట్టడించారు.ఎం.ఆదిమాట్లాడుతూ వనపర్తి జిల్లాలో అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలకు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భావనాలు ఏర్పాటు చేయా లన్నారు. నూతనంగా ఏర్పడిన చిన్నంబావి,రేవల్లి, అమరచింత, మదనాపురం మండల కేంద్రాలలో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు. వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించి అమ దబాకుల నుండి వీపనగండ్లకు తరలించాలన్నారు.అనంతర కలెక్టరేట్ ఏఓ భాను ప్రకాష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ, జిల్లా కమిటీ సభ్యులు కుమార్, యుగంధర్,అవినాష్ ఎస్ఎఫ్ఐనాయకులు మల్లేష్ ,ప్రసాద్, ఈశ్వర్, మహేష్, వెంకటేష్,చరణ్,శేఖర్ ,మహేష్ పాల్గొన్నారు.

'విద్యార్థుల్లో అభ్యాసన ఫలితాలు పెంచాలి '

నవతెలంగాణ వనపర్తి : ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల సబ్జెక్టుల యొక్క అకాడమిక్ స్టాండర్డ్స్ మీద అవగాహన పెంచుకొని విద్యార్థులలో అభ్యసన ఫలితాలను పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందు రాజులు సూచించారు. జిల్లాలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు 'ఉన్నతి' (అభ్యసన సామర్థ్యాల పెంపుదల) 10 వ తరగతి కొరకు 'లక్ష్య' అనే కార్యక్రమానికి మూడు రోజుల శిక్షణను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ప్రభుత్వము శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. . శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మన జిల్లాలో 102 ఉన్నత పాఠశాలలు, 15 కేజీబీవలు లు , 3 టీఎస్ మోడల్ స్కూలు ఉన్నా యన్నారు. 6 వ తరగతి నుండి 10వ తరగతి వరకు మొత్తం 30,100 విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో 900 ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహానంది ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, జయశంకర్ జయ రాములు కృష్ణయ్య భాస్కర్ సింగ్ మరియు శిక్షణ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ టికెట్

నవ తెలంగాణ- కొత్తకోట

ముచ్చటగా మూడోసారి దేవరకద్ర బిఆర్ఎస్ టికెట్ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి ఖరారు అయింది. సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ మొదటి జాబితా విడుదల చేశారు. అందులో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పేరు ఉండడం పట్ల దేవరకద్ర నియోజకవర్గంలో బాణసంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే ఆల మొదటి ప్రస్థానం ఈ విదంగా ఉంది. భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన తల్లి ఆల వరలక్ష్మమ్మ, తండ్రి ఆల రఘుపతి రెడ్డి, భార్య ఆల మంజుల, ఇద్దరు కుమార్తెలు ఆల ప్రీతి, ఆల శృతి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి బీఈ సివిల్ పూర్తి చేసి కాంట్రాక్టుగా పని చేశారు.2014 లో మొదటిసారిగా దేవరకద్ర నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసి 15,835 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు.2018 లో రెండవసారి దేవరకద్ర నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసి 35,504 ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందారు. మూడోసారి కూడా బిఆర్ఎస్ టికెట్ రావడంతో ఈ సారి భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని స్థానిక నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించండి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ- పాన్‌గల్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, ఎండి. జబ్బార్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రేమద్దుల గ్రామంలో పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు సీపీఐ(ఎం) రేమద్దుల గ్రామ కన్వీనర్ ఎం.వెంకటయ్య అధ్యక్షతన శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఏమైనాయి అని వారు ప్రశ్నించారు. కూటికి లేని కోట్ల మంది ప్రజలు దేశంలో ఆకలితో అల్లాడుతున్న వారి యొక్క ఆకలి తీర్చేది ఎట్లా పాలకులు ఆలోచించకపోవడం దారుణమన్నారు. దేశంలో దరిద్రం పెరుగుతుందన్నారు. నిరుద్యోగం పెరుగుతుంది. మరోవైపు ధనవంతులు కుబేరులవుతున్నారు. కేంద్రప్రభుత్వం పేదలను నిరుపేదలుగా చేస్తుంది. దేశాన్ని అభివృద్ధి చేయకుండా కుల,మత రాజకీయాల వైపు మళ్ళించడం ఏంటని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.దేవేందర్ నాయకులు గంధం భగత్, ఎండి.ఖాజ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ కోసం ప్రదీప్ గౌడ్ దరఖాస్తు దాఖలు

మదనాపురం : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజవర్గ కాంగ్రెస్ తరుపున టికెట్ ఆశిస్తూ టిపిసిసి ప్రధాన కార్యదర్శి,సీనియర్ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ సోమవారం గాంధీ భవన్ లో దరఖాస్తు చేసుకున్నారు.నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు పెద్ద ఎత్తున హజరై ప్రదీప్ గౌడ్ కి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి రాధాకృష్ణ రెడ్డి మాట్లాడారు.ముప్పై ఐదేండ్ల అనుభవంతో కాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉన్న ప్రదీప్ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజల చేత ఎన్నుకోబడి గతంలో ఎన్నో పదవులను అనుభవించారని తెలియజేశారు.గతంలో రెండు పర్యాయాలుగా అసెంబ్లీ టికెట్ ఆశించి చివరి క్షణంలో చేజారిన విషయం అందరికి తెలిసిన విషయమన్నారు.ఈ ఏడాదిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ బరిలో నిలవడం ఖాయమన్నారు. ఐ.కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్, మహబూబ్ నగర్ జిల్లా ఓబిసి అధ్యక్షులు బాలచందర్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
3
మంగళవారం 22 ఆగస్టు 2023



ఉరేసుకుని కాంట్రాక్టు ఏఎన్ఎంల నిరసన



మహబూబ్‌నగర్ డెస్క్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఆఫీస్ ఎదురుగా 7వ రోజు సమ్మెలో ఉరేసుకొని కాంట్రాక్టు ఏఎన్ఎంలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఫాసియోద్దీన్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్న నేటికీ పర్మినెంట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి నెలలో అన్ని రకాల పనులు చేయిస్తూ కేసీఆర్ కిట్టు, ఆన్‌లైన్‌లో, అన్ని రకాల పనులు చేయిస్తూ, 32 రికార్డులను ఆన్‌లౌన్ చేస్తూ 24గంటల పని చేస్తూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన గ్రామస్థాయిలో అనేక ఇబ్బందులను ఓర్చుకొని రాష్ట్ర ప్రభుత్వానికి పేరు తెస్తూ కరోనా కష్టకాలంలో కూడా రెండు సంవత్సరాలు కష్టపడి ప్రాణాలకు తెగించి పనిచేసిన ప్రభుత్వం గుర్తించకుండా నోటిఫికేషన్ వేసి ఎగ్జామ్ రాయాలని నిబంధన పెట్టడం చాలా దుర్మార్గమని ఆయన అన్నారు. ఏఎన్ఎంల శ్రమను గుర్తించకుండా వారిని పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. గ్రామాల్లో వ్యాక్సినేషన్, ఎన్‌సీడీ, పీఎన్‌సీల విసిట్, టీబీ కేసులు, లెప్రసీ ప్రతి నెల 100శాతం కావాలని పై అధికారులు ఏఎన్ఎంలపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొని పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. తక్షణమే కాంట్రాక్టు ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పండగ వారంతా సెలవులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సుగుణ, కృష్ణవేణి, పరిమళ, రాజేశ్వరి, కళావతి, సునీత, జలజ, జ్యోతి, అనురాధ, కళావతి, స్వప్న లక్ష్మీ, నరసమ్మ, సౌమ్య, రమ, నాగలక్ష్మి వన జ, రాధా, చంద్రకళ, అరుణ, సుజాత, హైమావతి, నిర్మల, శిరీష పాల్గొన్నారు.

కల్వకుర్తి సీటు జైపాల్ యాదవ్‌కే దక్కింది..!

- మరోసారి ఎమ్మెల్సీ కసిరెడ్డికి నిరాశ



కల్వకుర్తి : కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ టికెట్ ఎట్టకేలకు సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కే దక్కింది. టికెట్టు కోసం తీవ్రంగా ప్రయత్నించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి మరోసారి నిరాశ మిగిలింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో జైపాల్ యాదవ్ టిక్కెట్టు దక్కదని మీడియాలో ప్రచారం జరిగినప్పటికీ ఈ ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ సీఎం కేసీఆర్ జైపాల్ యాదవ్‌కు టికెట్ ఇస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఆయనకు ఉమ్మడి జిల్లాలో బీసీ కోటాలో టికెట్ దక్కినట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి కేవలం 3000 పైచిలు కోట్లతో గెలుపొందిన జైపాల్ యాదవ్ పనితీరుపై నియోజకవర్గ ప్రజలలో కొంత అసంతృప్తి ఈ నేపథ్యంలోనే అభ్యర్థిని మారుస్తారని ప్రచారం సాగింది. జైపాల్ యాదవ్‌కు టికెట్ ఇవ్వడం పట్ల కసిరెడ్డి నారాయణరెడ్డి వర్గీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

కొల్లాపూర్‌లో హర్షవర్ధన్ రెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ-పెంట్ల వెల్లి

కొల్లాపూర్‌లో హర్షవర్ధన్ రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు అన్నారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ తెలంగాణ భవన్‌లో సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యర్యంలో బాణసంచా పేలిచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బీరంకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కొల్లాపూర్ కోటపై బీఆర్ఎస్ జెండా ఎగురుతుందన్నారు. ఈ ఎన్నికల్లో బీరం హర్షవర్ధన్ రెడ్డి బారి మెజారిటీతో గెలిపించుకుటమని ముఖ్యమంత్రి కేసీఆర్ మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలుబెట్టుకొని బారి మెజారిటీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కానుకగా పంపుతామన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యమత్యంతో ఉండి పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్, సురేందర్ గౌడ్, హనుమంతు, జిల్లా కో-ఆప్షన్ నెంబర్ మతిన్, వెంకటస్వామి, పెట్రోల్ బాంక్ కాశన్న, బాలస్వామి, రఫి, మెగానాథ్ గౌడ్ పాల్గొన్నారు.

ఈ నెలాఖరు నాటికి నీరు విడుదల చేయాలి

- ప్రత్యేక కార్యదర్శి స్మిత సబర్వాల్



తిమ్మాజిపేట : పాలమూరు-రంగారెడ్డి 12వ ప్యాకేజీలో పరిధిలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి స్మిత సబర్వాల్ ఆదేశించారు. సోమవారం తిమ్మాజీపేట మండలంలోని గుమ్మకొండ గ్రామ పరిధిలో పాలమూరు రంగారెడ్డి 12 ప్యాకేజీ పరిధిలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను ఆమె పరిశీలించి ఈ నెలాఖరు నాటికి పూర్తిచేసి పాలమూరు రంగారెడ్డి నీటి విడుదలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జరుగుతున్న పనుల వివరాలను అడిగి ఆమె తెలుసుకున్నారు. ఆమె వెంట నీటిపారుదల ఎత్తిపోతల పథకం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పెంటా రెడ్డి, ఈఎన్సీ మురళీధర్ రావు, నగర్ కర్నూల్ రెవిన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, పాలమూరు రంగారెడ్డి నాగర్ కర్నూల్ చీఫ్ ఇంజనీర్ హమీద్ ఖాన్, మహబూబ్నగర్ చీఫ్ ఇంజనీర్ రమణారెడ్డి, ఎస్ ఈ లు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, చక్రధరన్, ఈఈలు శ్రీనివాస్ రెడ్డి, సంజీవరావు,డిఈలు అమర్ సింగ్, లోకిలాల్ తదితరులు పాల్గొన్నారు.

లక్కీడ్రాతో మద్యం దుకాణాలను కేటాయింపు

- కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ జిల్లాలో 67 మద్యం దుకాణాల కేటాయింపునకు మొత్తం 2,531 దరఖాస్తులకు స్వీకరించగా వాటిని స్టేషన్ల వారిగా ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా సముదాయ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ మరియు ఆబ్కారి శాఖ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు .. జిల్లాలో 67 మద్యం దుకాణాల కేటాయింపునకు వచ్చిన మొత్తం 2,531 దరఖాస్తుల లక్కీ డ్రా జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10గంటలకు ప్రారంభమై టెండరుదారుల సమక్షంలో పారదర్శకంగా కొనసాతుగు సాయంత్రం 5గంటలు పూర్తయ్యింది. ఈ లక్కీడ్రా ద్వారా కేటాయించైన మద్యం దుఖాణాలలో నూతన అభ్యార్థులు డిసెంబర్ 1 నుంచి మద్యం విక్రహించుటకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్, ఏఈఎస్ సుధాకర్, నాగర్‌కర్నూల్ సీఐ ఏడుకొండలు, కొల్లాపూర్ ఎస్‌హెచ్‌ఓ ఏడుకొండలు, తెల్కపల్లి ఎస్‌హెచ్‌ఓ జనార్ధన్, కల్వకుర్తి ఎస్‌హెచ్‌ఓ శంకర్, అచ్చంపేట ఎస్‌హెచ్‌ఓ కృష్ణ, జిల్లా ఎక్సైజ్ శాఖ సిబ్బంది, టెండర్‌దారులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో కందనూలు క్రీడాకారులకు పతకాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

హైదరాబాద్‌లోని గోల్కొండ నందు గల ఆర్టిలరీ సెంటర్‌లో బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ 2వ మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొన్న 10మంది కీడాకారుల్లో ఏడుగురు క్రీడాకారులు పతకాలు సాధించి తమ సత్తా చాటారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీలల్లో జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శనతో పతకాలు సాధించడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి యాదవ్, కోశాధికారి విజయ్



కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివ కుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు, సీనియర్ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-ఉప్పునుంతల

పత్తిపంట రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మండలంతో పాటు రాయిచెడు గ్రామ రైతులు అన్నారు. మండలం పరిధిలోని రాయిచెడు గ్రామంలో నవతెలంగాణ విలేకరితో రైతులు మాట్లాడుతూ ఈ ఏడాది వానాకాలం 21,350 ఎకరాలు పత్తి పంట సాగు చేశారు. రోహిణి కార్తీలో పత్తి విత్తనాలు రైతులు పొలంలో విత్తినారు. ఈ వానకాలం సీజన్‌లో రుతుపవనాల కదలికలు ఆలస్యం కావడం వల్ల రైతులు పొలంలో నాటిన గింజలు మొలకెత్తకపవడంతో నానా అవస్థలు పడ్డారు. వానలు ఇక పడవనె నమ్మకంతో పత్తిసాగు కొనసాగిస్తూ వచ్చారు. సరైనా సమయంలో వర్షాలు కురవకపోవడంతో పత్తిపంట ఎండలకు వెర్రబారి ఆకులు ముడుచుకొని రాలిపోతున్నాయి. వానలు లేక పత్తి విత్తనాలు విత్తి మూడు నెలలు గడుస్తున్నా పత్తి మొక్కలు జానెడు లోతు ఎదిగి నీరు లేక మొక్కలు ఎండిపోతున్నాయి. కొంత మంది రైతులు పంట చేతికి రాదని సాగు చేయకుండా వదిలేశారు. అన్నదాతలు చేసేదేమీ లేక పత్తి పంట చేతికి రాదని భావించి పంటను చాలాచోట్ల చెడగొడుతున్నారు. మండల వ్యవసాయ అధికారులు, పాలకులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతుల పట్ల కనకరించి ఉప్పునుంతల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి కరువుపై అంచనాలు వేసి పంటనష్టం కింద వ్యవసాయ రైతులను ఆదుకోవాలని అన్నదాతలు, మహిళా రైతుల, రైతులు కోరుతున్నారు. మండలం పరిధిలో రాయిచేడు గ్రామానికి చెందిన రైతు సోమవారం తన వ్యవసాయ పొలంలో వేసిన రెండు ఎకరాలు పత్తి పంట





వానలు లేక ఎండకు ఎర్రబారి ఎండిపోతున్న పత్తి పంటను చేతికి రాదని భావించి పంటను గుంటుకతో చెడగొట్టుకున్నామని రైతులు తోళ్ల బాలయ్య, తోళ్ల వెంకటయ్య, గొడుగు నవీన్ తెలిపారు. ప్రభుత్వం పత్తిరైతులను ఆదుకుంటే బాగుంటుంది.

పత్తి చేతికి రాదని బావించి..



పంట వేసినప్పటి నుంచి వానలు పడకపోవడంతో పత్తిపంట చేతికి రాదనుకొని పంటను చేతులార చెడగొట్టుకున్నం. పత్తిపంట వేసి అప్పులపాలయ్యాం. ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి మమ్మల్ని ఆదుకుంటే బాగుండు.

-లింగమయ్య, పత్తిరైతు, రాయిచేడు గ్రామం

పెండింగ్ బకాయిలు చెల్లించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు 2022వ సంవత్సరంలో పెంచిన ఏరియర్స్ ఏప్రిల్, మే నెలల్లో పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఒక్క కార్మికుడికి రూ.7,300 రెండు నెలల బకాయిలు చెల్లించాలని, వీటితో పాటు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోడంతో మున్సిపల్ కార్మికులు చాలా ఇబ్బందులు గురి అవుతున్నారని, వెంటనే ఈ జీతాలు చెల్లించకపోతే సోమవారం నుండి మెరుపు సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా సహకారదర్శి ఎస్.మల్లేష్ హెచ్చరించారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కార్యాలయం మేనేజర్ అనితకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించకపోతే సోమవారం నుండి విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్మికులు పనిచేసే సందర్భంగా సేఫ్టీ పరికరాలు అయినటువంటి మాస్కులు, గ్లౌజులు, బూట్లు ఇవ్వడం లేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యము 10లక్షల రూపాయలు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను వర్తింపజేయాలన్నారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి ఆదివారము సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించకుంటే నాగర్‌కర్నూలు కలెక్టర్ కార్యాలయాన్ని దిబ్బందనం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు రవి, సాయిలు, సాయి, పాండు, శ్రీకాంత్, వెంకటయ్య, మహిళా కార్మికులు బాలమ్మ, కృష్ణమ్మ, గుద్దటి బాలమ్మ, సక్కమ్మ సీఐటీయూ జిల్లా నాయకులు నాగరాజు పాల్గొన్నారు.



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ అన్నారు. జిల్లాలో విద్యా రంగంలో సమస్యలు పరిష్కరించాలని సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్‌లో అనేక సమస్యలతో సతమతమవుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు నెలల క్రితం సంక్షేమ గురుకుల హాస్టల్‌కు పెంచిన మెజార్జీలు నెల క్రిందట అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించినా ఇప్పటివరకు జీవో కాపీ ఇవ్వకుండా ఏ విధంగా విద్యార్థులకు పౌష్టికాహారమైన భోజనం అందిస్తారని మండిపడ్డారు. తక్షణమే అనుగుణంగా 2500 మెస్ చార్జీలు పెంచి సంక్షేమ హాస్టల్స్ గురుకులాలు సొంతభవనాలు నిర్మించాలన్నారు. చాలావరకు జిల్లా వ్యాప్తంగా శిథిలావస్థలో గదుల్లో విద్యార్థులు చదువుకుంటున్న కనీసం ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం



సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పి మన ఊరు-మన బడి కార్యక్రమం ప్రవేశపెట్టి కనీసం పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న విద్యార్థి సంఘాలను పాఠశాలలకు అనుమతి లేదని ప్రకటించడం హేయమైన చర్య అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాలలో రెగ్యులర్ ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మన ఊరు-మన బడి ప్రణాళికను ప్రతి ప్రభుత్వ పాఠశాలకు వర్తింపజేసి అధిక బడ్జెట్ కేటాయించాలన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో సమస్యలు అనేకంగా ఉన్నాయన్నారు. అమ్మాయిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తున్నది. కావున కస్తూర్బా గాంధీ పాఠశాలల సమస్యలు పరిష్కరించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చలర్ పోస్టులను భర్తీ చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా కళాశాలలో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని కోరారు. జిల్లా కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న జూనియర్ కళాశాలకు సొంత భవనం తక్షణమే నిర్మించాలని వారన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు నెంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడంపై లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండి.సయ్యద్, రవి, లక్ష్మణ్, సుల్తాన్, వివేక్, నాగరజు, సుల్తాన్ వివేక్ నాగరాజు వంశీ దిలీప్ శివ నాయక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ-పెంట్లవెల్లి

ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డీ.ఈశ్వర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆశ వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఈనెల 23న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ రేట్ల ముందు జరిగే ధర్నాలో పెంట్లవెల్లి పీహెచ్‌సీ పరిధిలో ఉన్న ఆశ వర్కర్లందరూ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పక్కనున్న ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్లు తెలంగాణలో కూడా ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పనికి తగ్గ పారితోషికం కాకుండా ఫిక్స్డ్ వేతన నిర్ణయించి ఆశల శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్విపతకాన్ని ప్రవేశపెట్టిన గ్రామస్థాయిలో పేదలకు చేరవేటంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల పని గుర్తించకుండా వెట్టిచాకి చేయించుకుంటున్నారని మండిపడ్డారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా గ్రామాలలో శానిటైజర్, బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ ప్రజలను సురక్షితంగా ఉంచుతూ వారికి సేవ చేశారన్నారు. ప్రభుత్వం వారిని అప్పుడు దేవుళ్ళుగా పరిగణించిందన్నారు.



తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని పేరుకే తప్ప ఆచరణలో కనీసం ఆశాలకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వకుండా పనిచేయించుకోవడం చాలా దుర్మార్గమన్నారు. ఫిక్స్డ్ వేతనం సాధించి వారి సమస్యలను పరిష్కారానికై 23న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు మంజుల, జహీరా, సువర్ణ, పుష్పలత పాల్గొన్నారు.

31న నిర్వహించే మొదటి పంపు డ్రైరన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- సెప్టెంబర్ 15న రెండు పంపుల ద్వారా నీటి విడుదలకు రంగం సిద్ధం
- అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి
- పెండింగ్ పనులు వేగవంతం చేయాలి
- ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి స్మిత సబర్వాల్

నవ తెలంగాణ-కొల్లాపూర్

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మొదటి పంపును ఈ నెల తేదీ 31న డ్రైరన్ నిర్వహించి, సెప్టెంబర్ 15న రెండోవ పంపు డ్రైరన్ తో పాటు మొదటి పంపు ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి స్మితా సబర్వాల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతంలో గల నార్లాపూర్ వద్ద నిర్మాణంలో ఉన్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మొదటి లిఫ్టు పనులను అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి ఆమె పరిశీలించారు. సెప్టెంబర్ 15వ తేదీ నుండి విడతలవారీగా నార్లాపూర్, ఎదుల,



వట్టెం లిఫ్ట్‌ల వద్ద మోటర్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 15న మొదటి పంపు సెప్టెంబర్ 25వ తేదీన రెండోవ పంపు ద్వారా నీటిని ఎత్తిపోయాలన్న లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. మూడు రిజర్వాయర్ల పరిధిలో విడతలవారీగా నీటి విడుదలకు మూడు లిఫ్టులకు సంబంధించి ఒక్కో లిఫ్టు వద్ద రెండు మోటార్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. నార్లాపూర్‌లోని మొదటి లిఫ్ట్ వద్ద పంపింగ్ మెయిన్, స్విచ్ బోర్డ్, మోటర్లను బిగించే వద్ద జరుగుతున్న పనులను ఆమె పరిశీలించి, అధికారుల తో ఎంత సమయం పడుతుందో అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరమైన అంశాలను త్వరితగతిన పూర్తి చేసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా డ్రైరన్‌కు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రాజెక్టు వద్ద జరుగుతున్న విద్యుత్ సబ్ స్టేషన్, స్విచ్ యార్డ్‌లను స్మితా సబర్వాల్ పరిశీలించారు. అంతకు ముందు నార్లాపూర్ వద్ద గెస్ట్ హౌస్ వద్ద మొదటి లిఫ్టుకు చెందిన అధికారులు ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యదర్శికి తెలంగాణ రాష్ట్ర ఎత్తిపోతల ప్రాజెక్టుల సలహాదారు పెంటారెడ్డి ఇప్పటివరకు జరిగిన పనులు చేపట్టాల్సిన ఇతర పనుల గురించి వివరించారు.

పర్యావరణ అనుమతులపై హర్షం..

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్రం పర్యావరణ అనుమతులు ఇవ్వడాన్ని ఆమె హర్షిస్తూ ఇందుకోసం కృషి చేసిన అధికారులను సీఎంఓ కార్యదర్శి స్మిత సబర్వాల్ అభినందించారు. తిమ్మాజీపేట మండలం గుమ్మకొండ గ్రామ పరిధిలో పాలమూరు-రంగారెడ్డి 12 ప్యాకేజీ పరిధిలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను ఆమె పరిశీలించి ఈ నెలాఖరు నాటికి పూర్తిచేసి పాలమూరు-రంగారెడ్డి నీటి విడుదలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జరుగుతున్న పనుల వివరాలను అడిగి ఆమె తెలుసుకున్నారు. ఆమె వెంట నీటిపారుదల ఎత్తిపోతల పథకం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పెంటారెడ్డి, ఈఎన్సీ మురళీధర్ రావు, నాగర్‌కర్నూల్ రెవిన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, పాలమూరు-రంగారెడ్డి నాగర్‌కర్నూల్ చీఫ్ ఇంజనీర్ హమీద్ ఖాన్, మహబూబ్‌నగర్ చీఫ్ ఇంజనీర్ రమణారెడ్డి, ఎస్ఈలు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, చక్రధరన్, ఈఈలు శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరావు, డీఈలు అమర్ సింగ్, లోకిలాల్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణిలో 9 ఫిర్యాదులు



నవ తెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 9 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె.మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. భూతగాదాల గురించి ఫిర్యాదు 6, ఇరువర్గాల మధ్య గొడవ 2, సొంత చెల్లి బంగారం తీసుకొని మోసం చేసిందని 1 ఫిర్యాదు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.

మొక్కల పంపిణీ





నవతెలంగాణ-కొల్లాపూర్

హరితహరంలో భాగంగా కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని 5, 6వ వార్డులలో మొక్కలు పంపిణీ చేశారు. సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహమూదా బేగం, ఖాదర్ పాషా, మున్సిపల్ కౌన్సిలర్ మేకల రమ్య, నాగరాజులు ఇంటింటికి పూల, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితహారంతోనే పర్యావరణ సమతుల్యం అవుతుందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలను వృక్షలుగా పెరిగే విధంగా సంరక్షించాలని కోరారు. కొల్లాపూర్ పట్టణాన్ని హరిత కొల్లాపూర్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుబుక్స్ వితరణ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు సోమవారం నేషనల్ వాసవి, వనిత క్లబ్ ఆదేశాల మేరకు మండల వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో 6వ తరగతి, 7వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్కులను వాసవి క్లబ్ అధ్యక్షులు పోల చంద్రమౌళి, వనితా క్లబ్ అధ్యక్షురాలు పోలసువర్ణలు అందజేశారు. అనంతరం తాము చదువుకున్న పాఠశాలలోని ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి ర్యాంకులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని అప్పుడే చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు వస్తుందన్నారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుందని, అంతేకాక నీడనిస్తాయని ఫలాలను కూడా ఇస్తాయని వారు అన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరీ సుధాకర్, వనిత క్లబ్ సెక్రటరీ హైమావతి, కోశాధికారి ప్రవీణ్, పద్మ వాసవి క్లబ్ నెంబర్లు మల్లేష్, లక్ష్మణ శెట్టి, బాలస్వామి, శంకరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు సునీల, సాయి శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-కోడేరు

మండలంలోని నర్సాయిపల్లి గ్రామానికి చెందిన వడ్ల సత్యనారాయణ చారి అనారోగ్యకారణలతో మరణించారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు సత్యనారాయణ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ రూ.5వేలు ఆర్థిక సహాయం కోడేరు మండల కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మిద్దె శాంతయ్య, కోడేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగా కిరణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట్ రెడ్డి, కోడేరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగేంద్రం, నర్సాయిపల్లి గ్రామ అధ్యక్షులు వేణుగోపాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

డోలారోహణ కార్యక్రమం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన గడ్డిగోపుల రాములు ఆహ్వానమేరకు సోమవారం డోలనారో హణ కార్యక్రమంలో ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపీటీసీ రవి కుమార్, ఉప సర్పంచ్ భీరం భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు పటేల్ రాములు, యువ నాయకులు వి.బాలింగ చారి, జంఘం పెద్ద రాజు, మాజీ వార్డ్ మెంబెర్ రాములు, జి.నాగేంద్రం, బి.అంజి, సాయిలు, పర్శరాముడు, సుదర్శన్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని ముష్టి పల్లి గ్రామానికి చెందిన దాసరి చెన్న మ్మ అనారోగ్యంతో సోమవారం మరణించింది. ఇట్టి విషయాన్ని టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీ శ్వరరావుకు సర్పంచ్ నాగమ్మ కురుమయ్య తెలుపగా ఆయన వెంటనే స్పందించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించమని చెప్పగా చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ బత్తుల నాగమ్మ కురుమయ్య మృతురాలు కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల కురుమయ్య, ముష్టిపల్లి ఉప సర్పంచ్ శివతేజ, గ్రామ వార్డు సభ్యులు పరుశరామ్, మాలమహానాడు జిల్లా కార్యదర్శి గుర్రాల బాలయ్య, మాలమహానాడు అధ్యక్షులు నరసింహ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అనువినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గద్వాల
4
మంగళవారం 22 ఆగస్టు 2023

వయో వృద్ధులు.. తరగని ఆస్తి : జడ్జీ శ్రీనివాస్



నారాయణపేటటౌన్ : వయో వృద్దులు తరగని ఆస్తి అని సీనియర్ జడ్జీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని లైన్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జీ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వయో వృద్ధుల అంటే తరగాన్ని ఆస్థి వాళ్ళ అనుభవాలు సమాజానికి ఉన్నత విలవలకు గౌరవం అని అన్నారు. భారత దేశ సంస్కృతి లో వృద్ధులకు గౌరవం ఉండేదని, కాలక్రమేణా సమాజంలో విదేశీ సంస్కృతికి అలవాటు పడి తల్లి దండ్రులను పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. వృద్ధులను సంరక్షించాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. 65 సంవత్సరాలు పై బడిన వాళ్లకు కొడుకుల నుంచి నిరాదరణకు గురైన వారికీ వెల్ఫేర్ అండ్ మెంట్ నేన్స్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజెన్ యాక్ట్ అనే చట్టం(ట్రిబ్యునల్)ఆర్డీఓ పరిధిలో ఉంటుందని పేర్కొన్నారు. రక్త సంబంధికులు కొడుకులు, కూతుళ్ళు, మనవళ్లు,మనవరాళ్లు పోసించే స్థాయిలో ఉండి వాళ్ల స్తోమతకు తగట్టుగా వృద్ధులను పోసించ కపోతే వారిపై ట్రిబ్యునల్‌కు వెళ్లి విచారణకై ఆర్డీఓ కోర్ట్ సంప్రదించవచ్చని సూచించారు. ఈ ట్రిబ్యునల్ పోషణకు కాకుండా వారి వైద్య పరీక్షలకు అయ్యే ఖర్చులను కూడా ఈ ట్రిబ్యునల్ ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. వృద్ధులు ఈ అవకాశాన్ని నియోగించుకోవచ్చన్నారు. రక్త సంబంధికులు ఎవరూ లేనివారికి ప్రతి జిల్లాలో ఓ సీనియర్ సిటిజన్ భవనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ట్రిబ్యునల్‌లో న్యాయవాదుల ప్రమేయం ఉండదని వృద్ధులు నేరుగా సంప్రదించవచ్చని అన్నారు. వయో వృద్ధులకు ఆసుపత్రుల్లో ప్రత్యేక లైన్, ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని, బస్సుల్లో ప్రత్యేక సీట్లను కేటాయించడం జరిగిందని అన్నారు.అనంతరం వృద్ధులను సన్మానించారు. ఈ సమావేశంలో ఏపీపీ సురేష్ కుమార్, న్యాయవాదులు నంద నామాజీ, దత్తు, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటయ్య, లోక్ అదాలత్ సిబ్బంది, పరలిగాల్ వలంట్రీస్, లైన్స్ క్లబ్ సభ్యులు ఆత్మ రామ్ ఏడ్కే, సాయినాథ్ పాల్గొన్నారు.

సత్వరమే ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి మంది రంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు దారుల సమస్యలపై తగుచర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



గట్టు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఆదివారం రాత్రి గట్టు మండలం ముచ్చోని పల్లి గ్రామంలో ఎమ్మార్పీ ఎస్ గట్టు మండల ఇన్‌చార్జి బల్గెర యేసన్న మాదిగ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మిట్టదొడ్డి ఇమ్మానేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మాట్లా డుతూ ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకూ పార్లమెంట్‌లో నోరుమెదపకపోవడం అంటే మాదిగలను మోసం చేయడమేనని అన్నారు. ఇప్పటికైనా ఆయా రాజకీయ పార్టీల ఎంపీలు పార్లమె ంట్‌లో ఎస్సీ వర్గీకరణ సాధనకు ఆయా పార్టీల ఎంపీలు గళమెత్తాలని అ న్నారు. లేదంటే మందకృష్ణ మాదిగ సారథ్యంలో గ్రామాల్లో ఆయా రాజకీయ పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు. అనంతరం ముచ్చోనిపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దేవేందర్, ఉపాధ్యక్షుడిగా లక్ష్మన్న, అధికార ప్రతినిధి గా మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా నరేష్, కార్యదర్శిగా కర్రెన్న, కార్యవర్గ సభ్యులుగా దేవేందర్, అనోక్, నరేష్, మల్లేష్, ఇశ్రా యేలు, పౌలు, కొత్తపల్లిపౌలు, వీరేశ్, గోపాల్, కర్రెన్న, లక్ష్మన్న, వీరన్న, లక్ష్మన్న, రాజు, గోవిందు, సురేష్, ఏసురాజు, శ్రీను, దినాకర్, దేవరాజు, నర్సింహులు, ప్రసాద్, జమ్మన్న, సీయోనులు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లక్ష్మన్న, మారెన్న, కర్రెన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కు అందజేత



గట్టు : మండలంలోని చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన కుర్వా తిప్పన్న నెల క్రితం అనారోగ్యంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. దీంతో ఆయన భార్యకు ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు బీమా ద్వారా మంజూరైన రూ. 5 లక్షల చెక్కును ఎంపీపీ విజయ్ కుమార్ సోమవారం అందజేశారు. ఆపదలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే,ఎంపీపీ, సర్పంచ్ ఉమాదేవేంద్రకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాసులు, ఉప్పరి రామయ్య, కురువ నరసింహులు జయరాం గౌడ్, కూర్వ నాగప్ప ,కర్వ పరమెష్, లక్ష్మణ, కూర్వా లింగన్న, బోయ ఇంజన్న, బోయ వీరేస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మున్సిపల్ ..
ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం ఎన్నిక

నారాయణపేట టౌన్ : తెలంగాణ మున్సిపల్ ఫోరం నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎండీ అజీమ్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్. శంకర్, జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ యూసుఫ్, ట్రెజరరీగా డీ. తిరుమలేష్, ఉపాధ్యక్షులుగా గులాం ఖాదర్ ఖాన్, జే. మల్లికార్జున్, శ్రీదేవి, లక్ష్మీ నరసింహ, జెంట్స్ సెక్రటరీ శ్రీనాథ్, సందీప్, సెక్ అర్నాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజా నాయక్, దేవరాజ్ తిమ్మప్ప, పబ్లిసిటీ సెక్రటరీ శ్రీనివాస్ జి, డి. చెన్నకేశవులు, ఈసీ మెంబర్ కమలా నాయక్‌లను ఎన్నుకున్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

నారాయణపేట టౌన్ : నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డికి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి లిస్టులోనే డైనమిక్ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి పేరు ఉండడంతో సోమవారం నారాయణ పేట పట్టణంలో పట్టణ అధ్యక్షులు విజయ్ సాగర్ ఆధ్వర్యంలో పేటలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సారి ఏకంగా మొదటి లిస్టులో ఎమ్మెల్యే పేరు ఉండడంతో సంబురాల్లో నాయ కులు మునిగితేలారు. మిఠాయి పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం ఎప్పుడు ఎమ్మెల్యేపై ఉంటుందని ఆశాభా వాన్ని వ్యక్తం చేశారు. నారాయణ పేట నియోజకవర్గంలో మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. కార్యక్రమంలో బీఆరెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

'అమ్మ నీకు జోహార్లు ' పుస్తకావిష్కరణ



నారాయణపేట టౌన్ : అమ్మ నీకు జోహార్లు.. అనే పుస్తకాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓ రవీందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాన్ని గూర్చి విశేష అంశాలను తెలుపుతూ తల్లిని మించిన దైవం లేదని, మన సంస్కృతిలోని గొప్పతనాన్ని తెలియజేశారు. మనం ఈ స్థితిలో ఉండటానికి కారణం అమ్మ అని అన్నారు. తల్లిని మించిన దైవం లేదని, నవమాసాలు మోసి కనిపెంచి పిల్లలను ఉన్నత స్థాయిలో చూడాలని ప్రతి తల్లి తహతహలాడుతుందని అన్నారు. అమ్మకు కొందరు ఇచ్చే విలువ వృద్ధాప్యంలో వృద్ధాశ్రమంలో వదిలేసి చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి ఈ పుస్తకం కనువిప్పు అంటూ పుస్తక రచయిత కులకర్ణి రామ్మోహన్ రావును అభినందించారు. అమ్మ గొప్పతనాన్ని తెలియజేయడం చాలా ఆనందంగా ఉందని రామ్మోహన్రావు రచయిత అన్నారు. ఈ కార్యక్రమంలో కవి తాటి నరసప్ప, డీఈఓ కార్యాలయ సిబ్బంది ఉదయభాను, శ్రీకాంత్ ,శ్రీనివాస్ ,మంజుల తదితరులు పాల్గొన్నారు.

తండ్రి గెలుపునకు.. తనయుడి ముమ్మర ప్రచారం

- వివిధ ఆలయాల్లో పూజలు
- మంగళ హారతులతో స్వాగతం
- మరోసారి ఆశీర్వదించాలని వేడుకోలు



జోగులంబ గద్వాల : 2018 ఎన్నికల్లో భర్త గెలుపే లక్ష్యంగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి నియోజకవర్గంలోని ఇంటింటికీ తిరిగి తన భర్తను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అయితే 2023 ఎన్నికల్లో తన తండ్రిని గెలిపించాలని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి గడపగడపకు తిరుగుతూ తన తండ్రికి ఓటు వేయాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహి స్తున్నారు. సోమవారం గద్వాల పట్టణం ఒకటవ వార్డులో నది అగ్రహారం వద్ద ఉన్న వివిధ ఆలయాల్లో పూజలు నిర్వ హించి ఇంటి ంటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన వెం బడి ఎమ్మెల్యే బండ్ల జ్యోతి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నదిఅగ్రహారానికి తరలివచ్చి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రావ ణమాసం మొదటి సోమవారం పురస్కరించుకొని పవి త్రమైన కృష్ణానది ఒడ్డున నది అగ్రహారం నుంచి ఇంటింటికీ ఆత్మీయంగా మాట పలకరింపు కార్యక్రమాన్ని ప్రారంభి ంచామని పేర్కొన్నారు. గద్వాల మండలం నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టడం జరిగిందని, గద్వాల మండలం రాజకీయ జీవితానికి ఎప్పుడూ అండగా నిలిచి నన్ను ఆశీర్వదించారని కోరారు. గద్వాల నియోజకవర్గ ప్రజలు మరోసారి సీఎం కేసీఆర్, తనను ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ మహిళలకు అండగా నిలి చిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, రైతు బంధు సమితి మల్దకల్ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు డీ ఆర్ విజయ్, రాముడు , కౌన్సిలర్లు , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, సింగల్ విండో, వ్యవసాయ మార్కెట్ యార్డ్, డైరెక్టర్స్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, రమేష్, సీతారాం రెడ్డి, సర్వా రెడ్డి, గోపి రెడ్డి , నరసింహారెడ్డి, ఆంజనేయులు, గద్వాల టౌన్ పార్టీ యూత్ అధ్యక్షుడు గంజి పేట మధు, యూత్ మండల అధ్యక్షుడు వేణు, బీఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

దాడులను అరికట్టడంలో..
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- ఐద్వా జిల్లా కార్యదర్శి. ఏ నర్మద



జోగులాంబ గద్వాల : మహిళలపై లైంగిక వేధింపులు, దాడులను అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ నర్మద అన్నారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు రాష్ట్రంలో అభద్రతా భావంతో జీవనం కొన సాగిస్తున్నారని అన్నారు. ఆకింపేటలోని స్పోర్ట్స్ స్కూల్లోని మహిళల పట్ల అక్కడి అధికారి లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, అలాగే పెద్దపల్లిలో ఒక మైనర్ బాలికను లైంగికంగా హింసించి చంపడం, ఎల్బీనగర్లో ఓ గిరిజన మహిళపై చాలా పాసవికంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించి దాడి చేయడం మానసికంగా హింసించడం లాంటి సంఘటనలు రోజురోజుకు పెరిగిపో తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోకపోవడంవల్లే రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిపై విచారణ చేపట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్మద, హుస్సేనమ్మ , కవిత తదితరులు పాల్గొన్నారు.


బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



జోగులాంబ గద్వాల : చౌక ధర దుకాణాల ద్వారా బియ్యాన్ని సక్రమంగా పంపిణీ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం ఐ డీ ఓ సీ చాంబర్ ఆహార సలహా సం ఘం సమావేశం అదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జనవరి 2023 నుంచి జూన్ 2023 వరకు జిల్లాలో ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులకు మంజూరు చేసిన బియ్యం సరఫరాపై చర్చించారు. అంగన్వాడీ కేంద్రాలకు మధ్యాహ్న భోజన పథకానికి ఫోర్టిఫైడ్ బియ్యం, వాటి పోషక విలువలను తెలుసు కుని విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా విద్యాధికారి సిరాజుద్దీన్‌ను ఆదేశించారు. ఏప్రిల్ 2023 నుంచి అన్ని రేషన్ షాపులలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును చర్చించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ ఉమాదేవి, డీఈఓ సిరాజుద్దీన్, , జిల్లా పౌరసరఫర అధికారి రేవతి, మహిళారిప్రజెంటేటివ్ వెంకటేశ్వరి, సురేష్, నిషార్, అహ్మద్ పాషా పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ప్రజావాణి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణికి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఏడు దరఖాస్తులను స్వీకరించినట్లు తెలి పారు. వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్‌స్టేషన్‌ల అధికారులు పోలీసు పరిధి లోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. బాధి తులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

నేడు విద్యాశాఖ కార్యదర్శి జిల్లా పర్యటన

నారాయణపేటటౌన్ : రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కరుణ వాకాటి మంగళవారం నారాయణపేట జిల్లా పర్యటన ఉంటుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 9:30 కు జిల్లా స్కిల్డె డెవలప్మెంట్ సెంటర్లో పిల్లల కోసం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.11:30 నుంచి 1:30 వరకు మన ఊరు - మనబడి ఎఫ్.ఎల్.ఎన్ ఎల్.టి. పి.లక్ష్య అనే అంశాలపై ఆమె చర్చిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డీఈఓ, ఎంఈఓలు, సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు, ఎస్ఎంసీ చైర్మన్ హాజరుకావాలని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

ఊట్కూర్ / ఉండవల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు సోమవారం నాగుల పంచమిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తలంటు స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించి పాముల పుట్టల్లో పాలు పోసి తమ భక్తి ని చాటుకున్నారు. పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉరేసుకొని అన్నా, చెల్లెలు మృతి

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో పళ్లా ఏరియాలో ఒకే ఇంట్లో అన్న, చెల్లెలు మహేష్, లక్ష్మి ఉరేసుకొని మృతి చెందారు. దీంతో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం నారాయణపేట పోలీసు అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నారాయణపేట ఏఎస్ఐ ఆరీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్పీతో పాటు డీఎస్పీకే సత్యనారాయణ, సీఐ రామ్ లాల్, రూరల్ ఎస్సై జయప్రసాద్ తదితరులు ఉన్నారు.




పేటలో బోనాలతో ఏఎన్ఎంల నిరసన



నారాయణపేట టౌన్ : జిల్లాలో కేంద్రంలో సెకండ్ ఏఎన్ఎంలు సోమవారం బోనాలతో నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ఎదుట ఆగస్టు 16వ తేదీ నుంచి సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని రిలే నిరాహార దీక్షలు ప్రారంభించి సోమవారం నాటికి ఆరవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎంలు మాట్లాడుతూ దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చర్చలకు రాక పోవడం సిగ్గుచేటని అన్నారు. గత 18 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నామని, తమ కష్టాలు తమకే తెలుసని తమ కష్టాలు చెబితే రామాయణం, మహాభారతం వంటివాటికన్న ఎక్కువ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కరోనా సమయంలో ఏఎన్ఎంలను దేవుళ్ళతో సమానంగా పోల్చారని, ఇప్పుడు వారిని పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను ఎలాంటి పరీక్షలు లేకుండా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అలాగే నోటిఫికేషన్ రద్దు చేయాలని, రెగ్యులర్ చేసే వరకు సమ్మెను విరమించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఏఎన్ఎంల యూనియన్ నాయకురాళ్లు సబిత, వెంకటేశ్వరమ్మ, భారతి, శోభ, చంద్రకళ, లక్ష్మి, రామేశ్వరి, అనురాధ, రాజేశ్వరితో పాటు తదితర ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ ఆర్మీకి ఎంపికైన అంజలికి సన్మానం

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని బాహర్ పేట వీధికి చెందిన బొర్ర మల్లమ్మ ,బాలప్ప దంపతుల కుమార్తె అంజలి బీఎస్ఎఫ్ ఆర్మీకి ఎంపికైంది. సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బాహర్ పేటలో నివాసం ఉంటున్న అంజలి నివాసంలో ఘనంగా సన్మానించారు. బొర్ర మల్లమ్మ ,బాలప్ప దంపతుల ముగ్గురు కూతుళ్ల ఇద్దరి కూతుళ్ల వివాహమైంది. మూడో కూతురు అంజలి బీఎస్ఎఫ్ ఆర్మీకి ఎంపిక కావడంతో మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ అంజలి తండ్రి బాలప్ప మేస్త్రి, తల్లి అంగన్వాడీలో ఆయాగా పనులు నిర్వహి స్తూ కుటుంబ పోషణ నిర్వహించేవారని, కూతురు ఆర్మీలో సెలక్షన్ కావడం సంతోషకరం అని అన్నారు.వారియర్స్ డిఫెన్స్ అకాడమీలో ఉచిత శిక్షణ తీసుకొని ఎంపికైనట్లు తెలిపారు. మొట్టమొదటిసారిగా పేట జిల్లా బాహర్ పేట వీధికి చెందిన అంజలి బీఎస్ఎఫ్ ఆర్మీలో ఎంపిక కావడంతో ముదిరాజ్ కులస్తులు సంతోషం వ్యక్తం చేశారు. దేశం కోసం సేవలు అందించడానికి వెళుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కతలప్ప (కార్తీక్), గడ్డం వినోద్, సంజీవ్ ప్రకాష్, బోకుల రాజు, సెట్లసాయప్ప, శ్రీనివాస్ మేస్త్రి, పి. అంజప్ప, ముదిరాజ్ సంఘం సభ్యులు వివిధ అవార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.



డిపో మేనేజర్‌కు వినతి



గట్టు : మండలంలోని తాటికుంట, తప్పెట్ల , మోర్సు, గొర్లఖాన్దొడ్డి, ఆరగిద్ద బస్సు సమయానికి నడిపించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీం పాషా విద్యార్థులతో కలిసి సోమవారం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థు లకు సమయానికి బస్సులు లేకపోవడంతో విద్యార్థులు 11 గంటలకు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థులకు మొదటి క్లాస్ అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం గద్వాల నుంచి ఎనిమిదిన్నరకు బయలుదేరితే గట్టుకు 10 గంటల వరకు చేరుతుందని తెలిపారు.పాఠశాలల సమయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడపాలని కోరారు. సోమవారం డిపో మేనే జర్ మంజులకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనే జర్ మాట్లాడుతూ మంగళవారం నుంచి 8:30 గంటలకు వచ్చేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సామజిక కార్యకర్త నాగన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ



నారాయణపేట టౌన్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నాలుగు రోజుల పాటు అధ్యయన యాత్ర చేశామని , ఆ యాత్రలో వచ్చిన సమస్యలు పరిష్కారం కోసం కలెక్టర్ ముట్టడి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోహన్, నరహరి మాట్లాడుతూ తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, లేనిచో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కలెక్టో ంట్ కార్యాలయానికి వెళ్తుండగా పోలీసులు, విద్యార్థుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. న్యాయమైన డిమాండ్ల కోసం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వెళుచుండగా పోలీసులు అరెస్ట్ చేయడం సరైంది కాదని అన్నారు. అంతకుముందు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల , పాత బస్టాండ్, సత్యనారాయణ చౌరస్తా మీదుగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి మున్సిపాలిటీ వివేకనంద పార్కు వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరహరి , మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు, పీడీఎస్‌యూ అధ్యక్షులు సాయికుమార్ , పీడీఎస్‌యూ నాయకులు, వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.